క్లుప్తంగా

జీఓ 117ను రద్దు చేయాలి


మాట్లాడుతున్న జనార్దనరావు

జి.సిగడాం: జీఓ 117ను రద్దు చేయాలని, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి ఏపీసీపీఎ స్ఈఏ శాఖ జిల్లా కౌన్సిలర్ మొయ్యి జనార్దనరావు, గౌరవ అధ్యక్షుడు మక్క సురేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యవర్గం సమావేశంలో మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. 2004 నుంచి పని చేస్తున్న ఉద్యోగులకు పెన్షన్ విధానం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. విజయనగరం జిల్లా అధ్యక్షుడు మొయ్యి శ్రీరామ్, కె.శంకరరావు, ధనుంజయ్, రమణ, పెంటన్నాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈగా అప్పారావు



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల హౌసింగ్ ఏఈగా ఎ.అప్పారావు గురువారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న ఉరిటి రాజేంద్రప్రసాద్‌కు బదిలీ అయింది. ఏఈ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. డిసెంబర్ 31వ తేదీలోగా 267 ఇళ్లు పూర్తిచేయటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అసంపూర్తగా ఉన్న ఇళ్లు, నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం


మాట్లాడుతున్న సాయిసందీప్

ఎచ్చెర్ల క్యాంపస్: సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పార్క్ ఫౌండేషన్ ఛైర్మన్, సైబర్ ఎనలిస్ట్ ఎస్.సాయి సందీప్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో గురువారం సైబర్ ప్రో-లాక్ పేరిట ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం, సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకడమిక్ రీసెర్చ్ సెల్ ప్రతినిధులు సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సైబర్ నేరగాళ్లు ఉపయోగించి మోసాలు చేస్తున్నారన్నారు. ఫోన్‌కు వచ్చే మెసేజ్‌లు, లింక్‌లు, ఓటీపీలను ఓపెన్ చేయవద్దన్నారు. వీసీ కె.ఆర్.రజిని మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. అత్యాస చూపించి మోసాలు చేసే నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జేఆర్‌పురం సీఐ ఎం.అవతారం, రెక్టార్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ పి.సుజాత, ఎచ్చెర్ల ఎస్ఐ వి.సందీప్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ చింతాడ రాజశేఖర్‌రావు, ఈసీఈ విభాగాధిపతి చింతాడ శ్రావణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం


తేజేశ్వరకుమార్‌ను సత్కరిస్తున్న గ్రామస్తులు

గార: మండలంలోని మెండపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేసి పదోన్నతిపై ఇచ్ఛాపురం మండలం బి.తోటవూరు పాఠశాలకు మ్యాథ్స్ అసిస్టెంట్‌గా వెళ్లిన కాగాపు తేజేశ్వరకుమార్‌ను మెండపేట గ్రామస్తులు, విద్యార్థులు గురువారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మెండపేట హెచ్ఎం పి.మీనాకుమారి, మాజీ ఎంపీపీ చీడి రాజేశ్వరి, చీడి రామారావు, మురళి, నరేష్, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం


కన్వీనర్‌కు చెక్ అందిస్తున్న దాతలు, ఎమ్మెల్యే

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని న్యూకాలనీ సత్యసాయి మందిరంలో అన్నదానం నిమిత్తం కిల్లశెట్టి తవిటమ్మ జ్ఞాపకార్థం రూ.ఒక లక్ష విరాళాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, అంధవరపు ప్రసాద్, సంతోష్, దాతలు ఎస్ఎస్ జ్యూయలరీస్ ప్రతినిధులు కిల్లశెట్టి సత్యనారాయణ, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షలు ప్రారంభం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజీ కేంద్రంలో గురువారం రెండు షిఫ్టుల్లో ఏపీ టెట్-2024 పరీక్ష నిర్వహించారు. మొదటి షిఫ్టులో 100 మందికి 93 మంది హాజరుకాగా, రెండు షిఫ్టులో 102 మందికి 93 మంది హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించారు.

జగన్మాతా నమోస్తుతే..!


శ్రీకాకుళం కల్చరల్:పెద్దబరాటం వీధిలో నీలమ్మతల్లి అలంకరణ


శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషిమాత అమ్మవారు


శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలో రాజరాజేశ్వరీ అమ్మవారికి అలంకరణ


గార: కళింగపట్నంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు


శ్రీకాకుళం కల్చరల్: విజయదుర్గా అమ్మవారికి అలంకరణ

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. దుర్గాదేవి విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి మండపాల్లో కొలువుదీర్చారు. దేవీ పీఠాలు, ఆలయాల్లో అమ్మవారికి క్షీరాభిషేకాలు, విశేష పూజలు, పీఠార్చనలు, కుంకుమపూజలు, దుర్గాభవానీ దీక్షలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కుంకుమపూజలు, అర్చనలు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం కల్చరల్: డేఅండ్ నైట్ కూడలి వద్ద ట్యాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో ఊరేగింపు


శ్రీకాకుళం కల్చరల్: బలగలోని కాలభైరవ దేవాలయంలో అమ్మవారు


ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం


రణస్థలం: కొండములగాంలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు


జి.సిగడాం: పెంట గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం


ఎచ్చెర్ల క్యాంపస్: కుంచాలకూర్మయ్యపేట దేవీ పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు


శ్రీకాకుళం కల్చరల్: పుణ్యపు వీధిలో దుర్గామాతకు కుంకుమ పూజలు


శ్రీకాకుళం రూరల్: బైరివానిపేటలో దేవీ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


రణస్థలం: పైడిభీమవరంలోని దుర్గాదేవి మండపంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


శ్రీకాకుళం కల్చరల్:తమ్మినాయుడు పేటవద్దగల అమ్మా సంస్థాన్‌లో మాలధారణలు


శ్రీకాకుళం కల్చరల్: ముత్యాలమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు


శ్రీకాకుళం కల్చరల్:ముత్యాలమ్మతల్లి ఆలయం వద్ద కోలాటం ప్రదర్శన


శ్రీకాకుళం కల్చరల్: బలగ బాలత్రిపుర కాలభైరవ పీఠం వద్ద సామూహిక పూజలు

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): పోరాటాల ద్వారానే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోగలమని పలువురు వక్తలు పేర్కొన్నారు. అఖిలపక్ష రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ఏడురోడ్ల కూడలి వద్ద మూడో రోజు గురువారం కూడా కొనసాగిన దీక్షలను కౌలు రైతు సంఘం నాయకులు బి.కృష్ణమూర్తి ప్రారంభించారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ అధ్యక్షుడు జి.రఘురాం, డీసీసీ అధ్యక్షులు ఎ.కృష్ణ, ఈశ్వరి, సీఐటీయూ టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రరావు, కె.మోహన్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.సింహాచలం, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రమణ, పి.ప్రసాదరావు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ ఎం.గోవర్ధనరావు,


దీక్షలో పాల్గొన్న నాయకులు, ప్రతినిధులు

వైఎస్సార్ సీపీ కార్మిక విభాగం నాయకులు ఎస్.వెంకటరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు రౌతు శంకరరావు, ప్రజానాట్యమండలి నాయకులు ఎస్.శ్రీనివాసరావు, సి.హెచ్.రామచంద్రరావు, రైతు సంఘ నాయకులు టి.నందోడు, యు.రాజేష్, కె.అప్పన్న, జి.కృష్ణ, కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

గారలో ఇసుక అమ్మకాలు ప్రారంభం

గార: మండల కేంద్రం గార సమీపంలో వంశధార నది నుంచి ట్రెడ్జింగ్ ద్వారా తవ్విన ఇసుకను మైన్స్ అధికారులు గురువారం నుంచి అమ్మకాలు ప్రారంభించారు. సచివాలయాలు వద్ద ప్రత్యేక యాప్ ద్వారా ఇసుక అవసరమైన వాళ్లు నమోదు చేసుకోవాలని మైన్స్ డీడీ మోహనరావు తెలిపారు. టన్నుకు రూ.340 లెక్కన అందిస్తామని, దూరం ఆధారంగా రవాణా చార్జీలు అదనంగా ఉంటాయని పేర్కొన్నారు. బిల్లు తీసుకువచ్చిన వాహనాలకు, ప్రభుత్వం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాలుకు పాయింట్ వద్ద ఉన్న టెక్నికల్ పర్సన్ ద్వారా లోడింగ్‌కు అనుమతిస్తామన్నారు. గార శివారులో పోలాకి మండలం వైపు ఉన్న ఇసుక మేటలను టెడ్జింగ్ విధానం ద్వారా సీఎస్పీ రోడ్డులోకి తీసుకువస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.రమణారావు తదితరులు పాల్గొన్నారు.


గార ర్యాంపు వద్ద మైన్స్ డీడీ, తహశీల్దార్

ఆటో డ్రైవర్లకు క్యారేజీల వితరణ

శ్రీకాకుళం న్యూకాలనీ: అరసవల్లి రోడ్డులోని శర్వాణి విద్యాలయ పాఠశాలలో ఆటో డ్రైవర్లకు గురువారం క్యారేజీల వితరణగా అందించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని పాఠశాల అధినేత అంధవరపు సూరిబాబు తమ పాఠశాల విద్యార్థులను బడికి తీసుకొచ్చే ఆటోడ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, క్లీనర్లకు రోజువారి భోజన సమయంలో ఉపయోగించే క్యారేజీలను అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, హెచ్ఎం డాక్టర్ కె.రేఖ, సిబ్బంది పాల్గొన్నారు.


క్యారేజీలు అందుకున్న వారితో అంధవరపు సూరిబాబు, సిబ్బంది

ఆర్థిక సాయం అందజేత

శ్రీకాకుళం: సీనియర్ కెమెరామేన్ బూరగాన గుణ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం కార్యదర్శి ఎస్.జోగినాయుడు, లయన్స్ క్లబ్ ఆఫ్ హర్షవల్లి చైర్మన్ హారికా ప్రసాద్ హామీ ఇచ్చారు. నగరంలోని ఆదివారంపేటలో ఉన్న గుణ స్వగృహంలో జరిగిన సంతాప సభలో పాల్గొన్న మీడియా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రూ.25 వేలను కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో శ్రద్ధానంద పట్నాయక్, పి.రాజశేఖర్, ఎం.ఎ.వి.సత్యనారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.


గుణ కుటుంబసభ్యులకు సాయం అందిస్తున్న దృశ్యం

వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీల్లో రాజకీయ జోక్యం!

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని 28 గ్రామ సచివాలయాలు ఉండగా 10 మంది వెల్ఫేర్ అసిస్టెంట్లకు బదిలీ చేశారు. వీరిలో కొందరికి పరిపాలన పరమైన బదిలీలు అంటూ దూర ప్రాంతాలకు బదిలీ అయింది. వీరి బదిలీల్లో కూటమి నాయకుల జోక్యం కనిపిస్తోంది.

ప్రధానంగా అల్లినగరం సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్‌ను పోలాకి మండలం గుప్పిడిపేట, ఎచ్చెర్ల వెల్ఫేర్ అసిస్టెంట్‌కు వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు, తోటపాలెం గ్రామానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్‌కు కోటబొమ్మాళి మండలం కురుడు గ్రామానికి బదిలీ చేశారు. ఈ బదిలీలు ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశంగా మారాయి.

శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడిగా కుమార రాజు


బుర్రి కుమారరాజు

శ్రీకాకుళం కల్చరల్ : శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆదేశాల మేరకు జాతీయ కన్వీనర్ కొల్లి రమాపతి సూచనల మేరకు ఉత్తరాంధ్ర శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడు ఈవేమన, జిల్లా గౌరవ అధ్యక్షుడు సురంగి మోహనరావుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. అధ్యక్షుడిగా కుమారరాజు, ఉపాధ్యక్షుడిగా కె.ఎ.రాములు, ప్రధాన కార్యదర్శిగా వావిలాపల్లి రాజారావు, కార్యదర్శులుగా మోహన గాంధీ, కిరణ్, సంస్కృతి కార్యదర్శులుగా కె.వి.రాజారావు, వాడాడ శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శిగా చోడవరపు లక్ష్మీ, కోశాధికారిగా కె.శ్రీను, ప్రచార కార్యదర్శిగా తాల్లూరి విజయ్‌లక్ష్మణ్, గౌరవ సలహాదారుగా జంధ్యాల శరత్‌బాబు ఎంపికై నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కుమారరాజు మాట్లాడుతూ విజయదశమిని పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5గంటలకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కవిసమ్మేళనం ఉంటుందని, కవులందరూ హాజరుకావాలని కోరారు.

యోగా పోటీల విజేతలకు బహుమతులు


విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని అందిస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు రసజ్ఞ, సాయికుమార్‌లకు గురువారం మారుతి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన మురళీధర్ నగదు బహుమతులు అందచేశారు. ఈ మొత్తాన్ని షిరిడిసాయి మందిరం కమిటీ చైర్మన్ డాక్టర్ మధు విలేకరి చేతుల మీదుగా అందజేశారు.

వైఎస్ జగన్‌ను కలిసిన స్వరూప్

వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.వి. స్వరూప్ గురువారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారని స్వరూప్ పేర్కొన్నారు. - శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)



సంక్షిప్తంగా..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట, ఎస్ఎంపురం, లింగాలపేట, కేశవరావుపేట, రాజీవ్‌నగర్ కాలనీలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ యోగేశ్వరరావు తెలిపారు.

గార : మండలంలోని కొత్తూరు సైరిగాం, సతివాడ, నిజామాబాద్, తూలుగు, వత్సవలస, గార, బూరవెల్లి, అంబళ్లవలస, పూసర్లపాడు, శాలిహుండం, బోరవానిపేట పంచాయతీల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని డీఈఈ పైడి యోగీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

కేసు నమోదు

ఎచ్చెర్ల క్యాంపస్: అజ్జిరాం గ్రామంలో ఉన్న తన మామిడి తోటలో తనకు తెలియకుండా 91 చెట్లును కాపలా పెట్టిన వ్యక్తి కొయ్య సత్యనారాయణ అనే వ్యక్తి కలప కోసం కొట్టించి విక్రయించాడని యజమాని సదాశివుని దీపక్ కుమార్ తెలిపారు. ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.సందీప్‌కుమార్ తెలిపారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని బయ్యన్నపేట, ఎచ్చెర్ల మండలంలోని ముద్దాడ, అల్లినగరం గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి పనులను చేపట్టాలి, నిధుల కేటాయింపు, గ్రామ సమస్యలపై చర్చలు జరిపారు. బయ్యన్నపేట సర్పంచ్ కొన్ని హేమ, ముద్దాడ సర్పంచ్ శంకర్, అల్లనగరం వైఎస్సార్‌సీపీ నాయకుడు మాడుగుల మురళీధర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

హరేరామ నగర సంకీర్తనలు ప్రారంభం

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని హరేరామ మందిరం భక్త బృందం ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన 41 రోజులు మండల దీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. నవంబరు 12 (కార్తీక శుద్ధ ఏకాదశి) వరకు దీక్షలు కొనసాగుతాయని భక్త బృందం ప్రతినిధులు పేర్కొన్నారు.

జీవరాశుల మనుగడ అవసరం



శ్రీకాకుళం కల్చరల్: సృష్టిలో జీవరాశుల మనుగడకు మనుషుల అవసరం లేదని, అదే మనిషి మనుగడ సాధించాలంటే జీవరాశులు తప్పక బతికి ఉండాలని ప్రకృతి వ్యవసాయ ఉద్యమ ప్రచారకర్త ఎం.విజయరామ్ అన్నారు. నగరంలోని నారాయణ తిరుమలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో గురువారం సుభాష్ పాలేకర్ కృషి(ఎస్పీకే) యువ రైతుల శిక్షణ ఆహ్వాన సదస్సులో ఆయన మాట్లాడారు. భాస్కర్ ప్రకృతి వ్యవసాయ రైతు దార్లపూడి రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధాన అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాస్, డాక్టర్ పి.ఎల్.ఎస్.రాజు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ డీడీసీ సభ్యులు బి.వి.రవిశంకర్ పాల్గొన్నారు.

సాంకేతిక విజ్ఞానంతో సమాజ వికాసం


విద్యార్థులు రూపొందించిన బ్లూటూత్ స్విచాఫ్ పరికరం

శ్రీకాకుళం రూరల్: సమాజ వికాసానికి సాంకేతిక విజ్ఞానం అవసరమని గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు అన్నారు. గురువారం గురజాడ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగాలు సంయుక్తంగా ప్రాజెక్టు ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. 2కే2ఫోర్ ప్రదర్శనలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఇటువంటి సాంకేతిక ప్రదర్శనలు కళాశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.